
జాతీయ తెలుగు దినపత్రిక
ప్రజా జ్యోతి
ప్రతిఅక్షరం - ప్రజల కోసం
ఖమ్మం
ఆదివారం 21 జులై 2024



## ఆ ఐదు పంచాయతీలు..

# ఆగమాగం

- అశ్వారావుపేట మండలంలో వరుణుడి ప్రతాపం
- రూపం మారిన పెదవాగు ప్రాజెక్టు
- గత ప్రభుత్వ రూ.కోటీ 20లక్షల నిధులు నీటిపాలు
- ఈ ఏడాది పంటలు ప్రశ్నార్థకమే..?
- దిక్కుతోచని స్థితిలో అన్నదాతలు



అశ్వారావుపేట

బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడనం ప్రభావంతో కొద్దిరోజులుగా కురుస్తున్న వర్షాల కారణంగా అశ్వారావుపేట మండలం ఆగం.. ఆగం అయ్యింది. వరుణుడి ప్రతాపంతో ముఖ్యంగా గుమ్మడవల్లి, బచ్చువారిగూడెం, రంగాపురం, అనంతారం, నారాయణపురం గ్రామ పంచాయతీల్లోని రైతన్నలకు కొండంత శోకం మిగిలింది. వేలాది మంది రైతన్నల కడుపు నింపే వరప్రదాయిని, అన్నపూర్ణ లాంటి పెదవాగు ప్రాజెక్టు రూపమే మారిపోయింది. ఇటీవలే ప్రాజెక్టు మరమ్మతుల కోసం గత ప్రభుత్వం విడుదల చేసిన రూ.కోటీ 20లక్షల నిధులు నీటిపాలయ్యాయి. ఎటుచూసినా పత్తి, వరి, కూరగాయలు, పామాయిల్ వంటి పంటలు ఇసుక మేటలతో దర్శనమిస్తున్నాయి. -మిగతా7లో

# ముంచెత్తిన వాన

- పొంగుతున్న కిన్నెరసాని, తాలిపేరు
- భద్రాచలం వద్ద పెరుగుతున్న గోదావరి
- దుమ్ముగూడెం, చర్ల మండలాల్లో రాకపోకలకు అంతరాయం
- ప్రజలు అప్రమత్తంగా ఉండాలి : కలెక్టర్ జితేశ్ పాటిల్



భద్రాద్రి కొత్తగూడెం

కొద్దిరోజులుగా కురుస్తున్న వర్షాల కారణంగా భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో వాగులు పొంగి ప్రవహిస్తున్నాయి. భద్రాచలం వద్ద గోదావరిలో వరద క్రమేపీ పెరుగుతున్నది. కిన్నెరసానిలో భారీగా వరద చేరడంతో 15 వేల క్యూసెక్కుల నీటిని బయటకు వదలిపెట్టారు. చర్ల మండలం తాలిపేరు ప్రాజెక్టు నుంచి 1.45 లక్షల క్యూసెక్కుల నీటిని వదులుతున్నారు. మొత్తం గేట్లు ఓపెన్ చేయడంతో దిగువ భాగంలో వరద ఉధృతంగా ప్రవహిస్తున్నది. గుంపల్లి- చర్ల గ్రామాల మధ్య రాకపోకలకు అంతరాయం కలిగింది. పర్ణశాలలో సీతమ్మ నారచీరెల ప్రదేశం నీట మునిగింది. భారీ వర్షాల కారణంగా భద్రాచలం డివిజన్ పరిధిలోని దుమ్ముగూడెం, చర్ల మండలాల్లో గ్రామాలకు రాకపోకలు నిలిచిపోయాయి. దుమ్ముగూడెం మండలంలో గుబ్బలమంగి వాగు పొంగి ప్రవహించడంతో కే లక్ష్మీపురం- పెదనల్లబల్లి -మిగతా6లో

# వరద బాధితులను ఆదుకోవాలి

## ఇసుక మేటలు వేసిన భూమికి ఎకరానికి రూ.50 వేలు ఇవ్వాలి

## మాజీ ఎమ్మెల్యే మెచ్చా నాగేశ్వరరావు డిమాండ్



అశ్వారావుపేట

పెదవాగు ప్రాజెక్టు వరదతో పంటలు, ఇళ్లు కోల్పోయిన వారిని ప్రభుత్వం ఆదుకోవాలని, వారికి నష్టపరిహారం చెల్లించాలని మాజీ ఎమ్మెల్యే మెచ్చా నాగేశ్వరావు డిమాండ్ చేశారు. గుమ్మడవల్లిలోని పెదవాగు ప్రాజెక్టు గండిపడిన ప్రాంతాన్ని,కట్ట మైసమ్మ వద్ద ముంపునకు గురైన పంటలను శనివారం ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ 16 వేల ఎకరాలకు సాగునీరు అందించి.. ఎందరో రైతులకు బతుకునిస్తున్న ప్రాజెక్టుకు గండిపడి పంట భూములను బీళ్లుగా మార్చిందన్నారు. ఇసుక మేటలు వేసిన ఒక ఎకరానికి రూ.50 వేలు, ఇల్లు పూర్తిగా కోల్పోయిన వారికి రూ.5 లక్షలు, స్వల్పంగా దెబ్బతిన్న వారికి రూ.3 లక్షల చొప్పున చెల్లించాలని డిమాండ్ చేశారు. అధికారుల తప్పిదం వల్లే ప్రాజెక్టుకు గండి పడిందని, దీనికి సీఎం రేవంత్‌రెడ్డి పూర్తి బాధ్యత వహించాలన్నారు. మేడిగడ్డ, కాళేశ్వరం ప్రాజెక్టులపై రాజకీయాలు వద్దని, ఈ వర్షాలకు రెండు ప్రాజెక్టుల్లో నీరు చేరి నిండుకుండలా ఉన్నాయన్నారు. ముగ్గురు మంత్రులు ఉన్న జిల్లాలో ప్రాజెక్టుకు గండిపడినా.. వారు జిల్లాను వదిలి హైదరాబాద్‌కే పరిమితమయ్యారని ఆరోపించారు. రుణమాఫీకి తెల్లకార్డు నిబంధనలు తొలగించాలని, అర్హులందరికి రుణమాఫీ చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు ఎంపీపీ జల్లిపల్లి శ్రీరామ్మూర్తి, మోహన్‌రెడ్డి, సత్యవరపు సంపూర్ణ, చందా లక్ష్మీనర్సయ్య, నారం రాజశేఖర్, పుట్టా సత్యం, యార్లగడ్డ శ్రీను, ఏసుబాబు, బీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

## విపత్తుల పట్ల అప్రమత్తంగా ఉండండి... తాసిల్దార్.



సత్తుపల్లి జులై20 ప్రజా జ్యోతి ఆర్ సి. : విపత్తుల పట్ల అప్రమత్తంగా ఉండాలని మండల అధికారులతో డిజాస్టర్ మేనేజ్మెంట్ ఆధ్వర్యంలో స్థానిక తాసిల్దార్ కార్యాలయంలో సమావేశాన్ని శనివారం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా యోగేశ్వరరావు మాట్లాడుతూ గత వారం నుంచి కురుస్తున్న వర్షాలకు ప్రజలకు ఎటువంటి ఇబ్బంది కలగాకుండా చూడాలన్నారు. ప్రతి అధికారి ఆయా శాఖల్లో ప్రజలకు ఎటువంటి అసౌకర్యాలు లేకుండా చూడాలని అన్నారు. ఈ సమావేశంలో ఎంపీడీవో చిన్న నాగేశ్వరరావు, ట్రాన్స్ కో ఏఈలు శరత్, సుజాత, పంచాయతీ రాజ్ ఏఈ వెంకటేశ్వర్లు%ఓ% మున్సిపల్ కమిషనర్ రవిబాబు, ఎంపీవో కృష్ణ ,ఆర్ ఐ లు నరేష్, జానీ మియా తదితరులు ఉన్నారు.

## ఆర్మీ జవాన్ కు అధికారిక లాంచనాలతో అంత్యక్రియలు వైరా ఎమ్మెల్యే ఘన నివాళి




కారేపల్లి జులై 20 ప్రజాజ్యోతి: అనారోగ్యంతో మృతి చెందిన ఆర్మీ జవాన్ తేజవత్ బాలాజీ అంత్యక్రియలు శనివారం స్వగ్రామైన సింగరేణి మండలం భాగ్యనగర్ తండాలో జరిగాయి.పారా మిలిటరీ ఇన్స్పెక్టర్ జి.దిలీప్ కుమార్ ఆధ్వర్యంలో 10మంది హెడ్ కానిస్టేబుల్,5గురు కానిస్టేబుల్ లతో 15మంది జవాన్లు అధికారిక లాంచనాలతో వీడ్కోలు పలికారు.జవాన్ అంత్యక్రియల్లో ప్రజలు అత్యధికంగా పాల్గొని,వర్షాన్ని సైతం లెక్కచేయకుండా భరతమాతకు సేవ చేసిన జవాన్ కు ఘనంగా వీడ్కోలు పలికారు.కాగా అంతకుముందు బాలాజీ మృతదేహాన్ని వైరా శాసనసభ్యులు మాలోత్ రాందాస్ నాయక్ సందర్శించి,పూల మాలలు వేసి,ఘన నివాళులర్పించారు.కుటుంబ సభ్యులను పరామర్శించి,తమ ప్రగాఢ సానుభూతిని తెలిపారు. ఈ కార్యక్రమంలో సింగరేణి మండల ఎమ్మార్వో ఎస్. సంపత్ కుమార్,టిపిసిసి రాష్ట్ర మహిళా ఉపాధ్యక్షురాలు పగడాల మంజుల,మండల కాంగ్రెస్ అధ్యక్షులు తలారి చంద్రప్రకాష్,సొసైటీ చైర్మన్ దుగ్గినేని శ్రీనివాసరావు,సొసైటీ డైరెక్టర్ అడ్డగోడ ఐలయ్య, హీరోలాల్,నాయకులు రామ్మూర్తి నాయక్,భీముడు నాయక్,పెద్ద బోయిన ఉమాశంకర్,ధరావత్ వినోద్ నాయక్,ఎస్సీ సెల్ అధ్యక్షులు మేదరి ప్రతాప్,ఎస్టీ అధ్యక్షుడు గోపాల్ నాయక్,మేదరి రాజా,స్థానిక,మండల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# నిరుపేదలకు అండగా సీఎంఆర్ఎఫ్... డాక్టర్ మట్టా

## 393 మందికి 1.46కోట్లు పంపిణీ



సత్తుపల్లి జులై20 ప్రజా జ్యోతి ఆర్ సి. : నిరుపేదలకు అండగా సీఎంఆర్ఎఫ్ అండగా ఉందని కాంగ్రెస్ రాష్ట్ర సీనియర్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ విజయ్ కుమార్ అన్నారు. శనివారం క్యాంపు కార్యాలయం లో ఆయన నియోజకవర్గంలోని సత్తుపల్లి, వేంసూర్, పెనుబల్లి, కల్లూరు, తల్లాడ మండలాల్లోని ప్రవేట్ హాస్పిటల్ వైద్యం చేయించుకున్న 393 మందికి రూ 1.46 కోట్ల రూపాయలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిరుపేదలైన వాళ్ళు కార్పొరేట్ హాస్పిటల్లో వైద్యం చేయించుకుంటే వారికి అండగా కాంగ్రెస్ ప్రభుత్వం ఉంటుందని, నిరుపేదలను అన్ని విధాలు ఆదుకునేందుకు తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం సిద్ధంగా ఉందన్నారు. రాష్ట్రంలో ఏ ఒక్కరు ఇబ్బంది పడకుండా ఉండేదుకు సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నామన్నారు. ఒకేసారి పెద్ద మొత్తంలో పేదలకు చెక్కులు అందించడం ఎంతో ఆనందంగా ఉందని సీఎం రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఈ కార్యక్రమంలో చల్లగుండ్ల నరసింహారావు, కొప్పుల రమేష్, పువాళ్ల ఉమా, గాదె చెన్నారావు, గొర్లమారి రామ్మోహన్ రెడ్డి, వినుకొండ కృష్ణ, దోమ ఆనంద్, జక్కుల ప్రభాకర్, చల్లారి వెంకటేశ్వరరావు, పల్లె రామకృష్ణ, బేతిని శ్రీనివాసరావు, కమల్ పాష, లబ్ధిదారులు కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# గిరిజన కుటుంబాలకు అండగా.... డాక్టర్ మట్టా,మధుబాబు.




సత్తుపల్లి జులై20 ప్రజా జ్యోతి. ఆర్.సి. : గత వారం రోజుల నుంచి ఎడతెరిపిలేని వర్షం కారణంగా మండల పరిధిలోని గంగారం గ్రామంలో గల లోతట్టు ప్రాంతమైన గట్టు బజార్ లో ఉన్నటువంటి యానాదుల 10 కుటుంబాలు నీటి మునిగి ఇబ్బందులు పడుతుంటే చరవాణి ద్వారా స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ రాగమయి దయా నంద్ కు సమాచారం ఇవ్వటంతో వెంటనే వారు దాసరి మధుమోహన్ రెడ్డి కి (మధుబాబు)సమాచారం అందించారు. స్పందించిన మధుబాబు కాంగ్రెస్ యువసేన ఆధ్వర్యంలో ఆ కుటుంబాలకు రక్షణగా ఉండేందుకు ఎస్సీ హాస్టల్ వార్డెన్ కృష్ణ తో మాట్లాడి వారికి వర్షాభావం తగ్గేవరకు వారికి పునరావాసం కల్పించాలని కోరగా వెంటనే అంగీకరించారు. ఆ కుటుంబాలను హాస్టల్లో ఉంచి వారికి ఏం కావాలన్నా అండగా నేను ఉంటానని మధుబాబు వారికి కావలసిన సౌకర్యాలు ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా మధుబాబు మాట్లాడుతూ గంగారం గ్రామంలో ప్రజలు ఎటువంటి ఇబ్బందులు పడవద్దని అందరికీ అండగా నేనుంటాను, కాంగ్రెస్ యువసేన ఉంటుందని ఎటువంటి ఇబ్బంది వున్నా సంప్రదించాలన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ యువజన సభ్యులు ఉన్నారు.

# భారీ వర్షాల కారణంగా ఆస్తి, ప్రాణ నష్టం జరగకుండా అన్ని ముందస్తు చర్యలు తీసుకోవాలని, అధికారులను ఆదేశించిన జిల్లా కలెక్టర్ నిజాముల్ ఖాన్



ఖమ్మం ప్రతినిధి జూలై 20 ప్రజా జ్యోతి. చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు. శనివారం టెలీ కాన్ఫరెన్స్ ద్వారా రెవిన్యూ, మునిసిపల్, పంచాయతీ రాజ్, ఇర్రిగేషన్ అధికారులకు చేపట్టాల్సిన చర్యలపై కలెక్టర్ దిశానిర్దేశం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, జిల్లాలో ఎడతెరిపి లేకుండా వర్షాలు కురుస్తున్నందున అధికారులు అప్రమత్తంగా ఉండాలని తెలిపారు. డ్రెయిన్స్ లలో నీటి ప్రవాహానికి అడ్డంకులు కలగకుండా ప్రతి డ్రెయిన్ నుండి వర్షపు నీరు ఆటంకం లేకుండా ప్రవహించేలా చూడాలన్నారు. జిల్లాలోని నీటి వనరుల నిరంతర పర్యవేక్షణ చేయాలన్నారు. రిజర్వాయర్, చెరువుల నీటి నిల్వలు ఎప్పటికప్పుడు పరిశీలించాలని ఆయన తెలిపారు. పొంగుతున్న వాగులు, నిండివున్న చెరువుల వల్ల ఎలాంటి ప్రమాదాలు జరగకుండా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. నీటి ప్రవాహం ఉన్న వంతెనలు, కల్వర్టుల వద్ద రాకపోకలు నిలిపి, బారికేడ్లు, సైన్ బోర్డులు ఏర్పాటుచేయాలని, బాధ్యత గల అధికారులు పర్యవేక్షణ చేయాలన్నారు. కూలిపోయే ఇళ్లలో నివసిస్తున్న వారిని సురక్షిత ప్రాంతాలకు తరలించాలన్నారు. లోతట్టు ప్రాంతాల ప్రజలకు పాఠశాల, గ్రామ పంచాయతీ, ప్రభుత్వ భవనాలను గుర్తించి పునరావాస కేంద్రాల ఏర్పాటు చేయాలన్నారు. పునరావాస కేంద్రాల వద్ద వైద్య శిబిరాల ఏర్పాటు చేయాలన్నారు. విద్యుత్ వైర్లు తెగిపోతే వెంటనే మరమ్మత్తులు చేయాలని, వ్రేలాడే విద్యుత్ తీగలు, ఇండ్ల పై నుండి వెళ్లే తీగలు, రక్షణ లేని ట్రాన్స్ఫార్మర్ల పట్ల అన్ని జాగ్రత్తలు తీసుకోవాలని, విద్యుత్ షాక్ లతో ఎలాంటి ప్రాణనష్టం వాటిల్లకుండా అన్ని ముందస్తు చర్యలు తీసుకోవాలని అన్నారు. పారిశుద్ధ్యం పై ప్రత్యేక చర్యలు తీసుకోవాలని, నీరు నిల్వలు ఉండకుండా, చెత్త నిల్వలు లేకుండా చూడాలన్నారు. రెవిన్యూ, పోలీస్, పంచాయతీ రాజ్, విద్యుత్, మునిసిపల్, ఇర్రిగేషన్ తదితర శాఖల అధికారులు క్షేత్ర స్థాయిలో అందుబాటులో ఉండాలని, సమన్వయంతో పనిచేయాలని కలెక్టర్ ఆదేశించారు. ఈ టెలీ కాన్ఫరెన్స్ లో అదనపు కలెక్టర్ డి. మధుసూదన్ నాయక్, ఖమ్మం నగరపాలక సంస్థ కమీషనర్ అభిషేక్ అగస్త్య, ఇర్రిగేషన్ సిఇ విద్యాసాగర్, విద్యుత్ ఎస్ఇ సురేందర్, ఆర్డీవోలు, ఎంపిడిఓ లు, తహశీల్దార్లు, మునిసిపల్ కమిషనర్లు, అధికారులు పాల్గొన్నారు.

# అర్హులైన ప్రతి రైతుకు రుణమాఫీ వర్తింపు.

ఆరు గ్యారెంటీ పథకాల అమలే ప్రభుత్వ లక్ష్యం.

సీతారామ ప్రాజెక్టు నీళ్లు సింగరేణి మండలనికి వస్తాయి.

గ్రామాలలో పరిశుభ్రత పాటించాలి.


వైరా శాసనసభ్యులు మాలోత్ రాందాస్ నాయక్.






కారేపల్లి జులై 20 ప్రజా జ్యోతి: అర్హులైన ప్రతి ఒక్క రైతుకు రుణమాఫీ వర్తించేలా ప్రభుత్వం కృషి చేస్తుందని ఆగస్టు 15 లోపు రెండు లక్షల రుణమాఫీ రైతులకు సమకూరుస్తుందని వైరా ఎమ్మెల్యే మాలోత్ రాందాస్ నాయక్ అన్నారు. ఎంపీడీవో కార్యాలయంలో శనివారం మండల తాసిల్దార్ సంపత్ కుమార్ అధ్యక్షతన 14 మంది లబ్ధిదారులకు 14 లక్షల1624 రూపాయల కళ్యాణ లక్ష్మి చెక్కులను ఎమ్మెల్యే చేతుల మీదుగా అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన హామీ మేరకు ఆరు గ్యారెంటీ పథకాలు అమలు చేయడమే లక్ష్యంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో కాంగ్రెస్ ప్రభుత్వం పనిచేస్తుందన్నారు. గత ప్రభుత్వం రైతులకు లక్ష రూపాయల రుణమాఫీ చేస్తామని హామీ ఇచ్చి పది సంవత్సరాల్లో దశలవారీగా కొద్దిమందికే వర్తించిన ఆహామీ తీసుకున్న రుణాలు వడ్డీలకే సరిపోయిందని అన్నారు. నేడు కాంగ్రెస్ ప్రభుత్వం ఒకేసారి రెండు లక్షల రూపాయల రుణమాఫీని చేస్తుందని తెలిపారు. ఎవరైనా రైతులు భూములకు సంబంధించి సర్వే నెంబర్లలో స్వల్ప తేడాలు ఉంటే వాటిని గుర్తించి అందరి రైతులకు రుణమాఫీ వర్తించేలా చూడాలని ఎమ్మార్వో ,వ్యవసాయ అధికారులకు సూచించారు. ఇకపోతే పోడు భూములకు సంబంధించి బోర్లు వేసుకున్న రైతులకు ఆయా పంచాయతీలలో తీర్మానాల ఆమోదించి విద్యుత్తు మోటార్ల ఏర్పాటుకు సహకరించాలని అధికారులను కోరారు. ప్రభుత్వమే విద్యుత్ సౌకర్యంతో పాటు మోటార్లు అందజేస్తుందని గుర్తు చేశారు. ఇందిరమ్మ రాజ్యం అందించే క్రమంలో ప్రజలకు ఇచ్చిన ప్రతి హామీని నెరవేర్చడంతోపాటు సమస్యల పరిష్కారం కోసం ప్రభుత్వం పని చేస్తుందన్నారు. ప్రజలు తమకున్న ఇబ్బందులను పరిష్కరించుకునే క్రమంలో అధికారుల వద్దకు వస్తే సంయమనం పాటించి వాటిని పరిష్కరించే విధంగా ఉండాలని సూచించారు. అధికారులు ఎవరైనా టిఆర్ఎస్ సానుభూతి పనులు ఉంటే స్వచ్ఛందంగా ఈ మండలం నుంచి బదిలీ చేయించుకొని వెళ్లచ్చని సూచించారు. ఈ సమావేశంలోసీతారామ ప్రాజెక్టు నీళ్లు సింగరేణి మండలానికి రావాలి అని సొసైటీ డైరెక్టర్ సీనియర్ నాయకులు అడ్డగోడు ఐలయ్య ఎమ్మెల్యేకు సూచించారు వెంటనే స్పందించిన ఎమ్మెల్యే సీతారామ ప్రాజెక్టుకు సంబంధించి సింగరేణి మండలానికి నీరు అందేలా ప్రయత్నిస్తానని హామీ ఇచ్చారు. వర్షాకాలం మొదలైంది గ్రామాలలో పంచాయతీ సెక్రటరీలు నిత్యం ప్రజలకు అందుబాటులో ఉండి గ్రామాలలో శుభ్రత పాటించే విధంగా ప్రజలను చైతన్యం చేస్తూ గ్రామ పరిసర ప్రాంతంలో శుభ్రంగా ఉంచి అంటువ్యాధులు ప్రబలకుండా కృషి చేయాలని కార్యదర్శులకు సూచించారు. ఈ కార్యక్రమంలో సింగరేణి ఎంపీపీ మాలోత్ శకుంతల మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు తలారి చంద్రప్రకాష్, ఎంపీటీసీ ఇమ్మడి రమాదేవి, ఇమ్మడి తిరుపతిరావు, సొసైటీ చైర్మన్ దుగ్గినేని శ్రీనివాసరావు, రాష్ట్ర మహిళా కాంగ్రెస్ ఉపాధ్యక్షురాలు పగడాల మంజుల, అడ్డగోడ ఐలయ్య, బానోతు రామ్మూర్తి నాయక్, మల్లెల నాగేశ్వరరావు, ధారావత్ వినోద్, మేధర (తోని) వీర ప్రతాప్, రాజా, ఎమ్మార్వో ఎస్. సంపత్ కుమార్, ఇన్చార్జ్ ఎంపీడీవో రమేష్, కారేపల్లి ఎస్సై ఎన్ రాజారాం, ఆర్ ఐ జార్జ్, ఎంపీ ఓ పర్వీన్ ఐసర్ తదితరులు పాల్గొన్నారు.

## రైతులందరికీ రుణాలు మాఫీ చేయాలి.



సొసైటీ చైర్మన్ దుగ్గినేని శ్రీనివాసరావు.

కారేపల్లి జులై 20 ప్రజా జ్యోతి: సింగరేణి మండల కేంద్రంలోని ఎంపీడీవో ఆఫీస్ సమావేశ మందిరంలో శనివారం మండల పరిధిలోని అర్హులైన కళ్యాణ్ లక్ష్మి, షాదీ ముబారక్ లబ్ధిదారులకు వైరా ఎమ్మెల్యే మాలోతు రాందాస్ నాయక్ ఆధ్వర్యంలో చెక్కుల పంపిణీ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో కారేపల్లి సొసైటీ చైర్మన్ దుగ్గిని శ్రీనివాసరావు ఆధ్వర్యంలో సొసైటీ డైరెక్టర్లు తో కలిసి సింగరేణి మండల పరిధిలోని వ్యవసాయం చేసుకుంటు బ్యాంకులలో అప్పున్నటువంటి ప్రతి రైతు రుణం మాఫీ చేయాలని, పాసుబుక్కు ప్రామాణికంగా రైతుల రుణమాఫీ ప్రస్తుతం ప్రభుత్వం చేస్తుంది, దాని వలన పాసుబుక్కులు లేని రైతులు ఎందరో నష్టపోతున్నారని వారి రుణాలు మాఫీ కాక ఆందోళన చెందుతున్నారు. అందుకు వెంటనే ప్రభుత్వం ఒక నిర్ణయం తీసుకొని బ్యాంకులలో అప్పు ఉన్న ప్రతి రైతు రుణమాఫీ పథకం వర్తింపచేయాలని వారు ఎమ్మెల్యేకి వినతి పత్రం అందజేశారు. ఎమ్మెల్యే వెంటనే స్పందించి ఈ విషయం ప్రభుత్వ దృష్టి తీసుకెళ్తానని హామీ ఇచ్చారు.

## బాధిత కుటుంబానికి బియ్యం వితరణ.



కారేపల్లి, జులై 20, ప్రజాజ్యోతి : సింగరేణి మండలం సూర్య తండా గ్రామానికి చెందిన జరుపల శంకర్ ఇటీవల ప్రమాదవశాత్తు ఫ్యాన్ రెక్కలు తగిలి మృతి చెందాడు. స్థానిక కాంగ్రెస్ నాయకుల విజ్ఞప్తి మేరకు మృతుడి దశదినకర్మల కోసం వైరా ఎమ్మెల్యే మాళోత్ రాందాస్ నాయక్ మృతుని కుటుంబానికి శనివారం క్వింటా బియ్యం వితరణ చేయగా స్థానిక నాయకులు బాధిత కుటుంబ సభ్యులకు అందజేశారు . ఈ కార్యక్రమంలో సూర్య తండా కాంగ్రెస్ నాయకులు ఎంపిటిసి భూక్యా పార్వతి, మాజీ ఎంపీపీ బాణోత్ పద్మావతి, చందావత్ వినోద్, చందావత్ శంకర్, చందావత్ హరిదాస్, ఆంగోత్ రవి, దాగూర్, జరపల రవి, జరపల నాగు , తదితరులు పాల్గొన్నారు.

## అమ్మ మాట అంగన్వాడి బాట.



అంగన్వాడి కేంద్రంలో అక్షరాభ్యాసం.

కారేపల్లి,జులై 20, ప్రజా జ్యోతి: సింగరేణి మండల కేంద్రం కరేపల్లి లోని వెంకటేశ్వర స్వామి సంత దేవస్థానం పరిధిలో గల ప్రాథమిక పాఠశాల హెచ్ఎం జాకీర్ ఆధ్వర్యంలో అంగన్వాడి కేంద్రంలో శనివారం విద్యార్థులకు అక్షరాభ్యాస కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ప్రభుత్వ కళాశాల ప్రిన్సిపాల్ మీటకోట సింహాచలం హాజరై చిన్నారులను దీవించారు.ఈ సందర్భంగా విద్యార్థులకు అవసరమైన ప్లేట్లు, గ్లాసులు, పలకలు, చార్టులు తదితర సామాగ్రిని పాఠశాల హెచ్ఎం. జాకీర్ కి అందజేశారు.అనంతరం పిల్లలకు ప్రేరణాత్మకమైన సందేశాన్ని వినిపించారు.తమ అమూల్యమైన సమయాన్ని అంగన్వాడి అక్షరాభ్యాస కార్యక్రమానికి కేటాయించి,విద్యార్థులకు అవసరమైన సామాగ్రిని అందజేసిన ప్రిన్సిపాల్ సింహాచలానికి పాఠశాల హెచ్ఎం జాకీర్ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో పాఠశాల అధ్యాపకులు సునీత,అంగన్వాడి టీచర్ విజయ కుమారి, అంగన్వాడీ సిబ్బంది,పిల్లల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

## సీఎం,డిప్యూటీ సీఎం చిత్రపటాలకు పాలాభిషేకం.



ముదిగొండ జూలై 20(ప్రజా జ్యోతి) : రాష్ట్ర ప్రభుత్వము ప్రకటించిన రూ రెండు లక్షల రైతు రుణమాఫీపై హర్షం వ్యక్తం చేస్తూ మండలపరిధిలో న్యూలక్ష్మీపురంలో కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ ఆధ్వర్యంలో రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉపముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క చిత్రపటా లకు శనివారం పాలభిషేకం చేశారు. ఈసందర్భంగా కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు పల్లెపొంగు రమేష్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రజా సంక్షేమమే ధ్యేయంగా పని చేస్తూ ముందుకు వెళుతుందన్నారు.ప్రజా ప్రభుత్వానికి రైతులు,ప్రజల ఆశీస్సులు ఉండాలన్నారు.ఈకార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మైనార్టీ సెల్ జిల్లా ఉపాధ్యక్షులు మహమ్మద్ అజ్గర్,గ్రామ మాజీ సర్పంచ్ వాగదాని కన్నయ్య,కిసాన్ సెల్ మండల ఉపాధ్యక్షులు పోతురాజు పురుషోత్తం,సేవాదళ్ మాజీ మండల అధ్యక్షులు ఊరుకొండ రాజు,మాజీ వార్డ్ మెంబర్లు పూజల యాదగిరిగౌడ్,ఎస్డీ రఫీ, మారుతి వీరయ్య ,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కొట్టె శ్రీనివాసరావు,బట్టు బసవయ్య వాగదాని సతీష్,సయ్యద్ నాగుల్ మీరా,బర్ల రాంబాబు,మల్ల నరసింహారావు,కన్నోజు నాగచారి, మారుతి సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఆకుల గాంధీని పరామర్శించిన ఎంపీ వద్దిరాజు



ఖమ్మం ప్రతినిధి జులై 20 ప్రజా జ్యోతి. : భారత రాష్ట్ర సమితి (బీఆర్ఎస్) పార్లమెంటరీ పార్టీ డిప్యూటీ లీడర్ వద్దిరాజు రవిచంద్ర ఇటీవల అస్వస్థతకు గురైన మున్నూరుకాపు సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు ఆకుల గాంధీని పరామర్శించారు. ఎంపీ రవిచంద్ర బీఆర్ఎస్ సీనియర్ నాయకులు శీలంశెట్టి వీరభద్రంతో కలిసి శనివారం ఉదయం ఖమ్మంలోని గాంధీ నివాసానికి వెళ్లి ఆయన్ను కలిశారు. గాంధీ ఇటీవల అస్వస్థతకు లోనై హైదరాబాద్ నగరంలోని ఒక ప్రముఖ ఆస్పత్రిలో వైద్య పరీక్షలు చేయించుకుని ఖమ్మంలోని తన నివాసంలో విశ్రాంతి తీసుకుంటున్నారు.ఆకుల గాంధీని ఎంపీ వద్దిరాజు పరామర్శించి యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు, త్వరితగతిన కోలుకుని నిండూ నూరేళ్ల ఆయురారోగ్యాలతో జీవించాలని మనసారా ఆకాంక్షించారు.

## మంత్రి పొంగులేటి చొరవతో కూసుమంచిలో ప్రభుత్వ జూనియర్ కళాశాల

**ఉత్తర్వులు జారీ చేసిన ప్రిన్సిపల్ సెక్రటరీ**
**ఈ విద్యా సంవత్సరం నుండే అందుబాటులోకి**
**సోమవారం నుంచి అడ్మిషన్ల ప్రారంభం**



ఖమ్మం ప్రతినిధి జులై 20 ప్రజా జ్యోతి. : బాధ్యతలు స్వీకరించి ఏడాది తిరగకముందే పాలేరు నియోజకవర్గాన్ని తెలంగాణ రెవెన్యూ, గృహనిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి అభివృద్ధిలో పరుగులు పెట్టిస్తున్నారు. నియోజకవర్గ వ్యాప్తంగా రోడ్లు, డ్రైనేజీలకు శంకుస్థాపనల చేయడం, మున్నేరుకు కరకట్ట నిర్మాణ పనులను ప్రారంభించడం , చెక్ డ్యాంల ఏర్పాటు అదేవిధంగా ప్రభుత్వ ఇంజనీరింగ్ కళాశాలకు శాశ్వత భవన నిర్మాణానికి శంఖుస్థాపన చేసేందుకు ప్రణాళిక సిద్ధం చేయడం లాంటి అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేస్తూ వస్తున్నారు. ఈ క్రమంలోనే మంత్రి పొంగులేటి చొరవ నేపథ్యంలో ప్రభుత్వ ప్రిన్సిపల్ సెక్రటరీ కూసుమంచి మండల కేంద్రంలో ప్రభుత్వ జూనియర్ కళాశాలను ఏర్పాటు చేయాలని ఇంటర్మీడియట్ బోర్డ్ కు ఆదేశాలు ఇస్తూ శనివారం ఉత్తర్వులు జారీ చేశారు. 2024-25 ఏడాది నుంచే కళాశాల అందుబాటులోకి రావాలని ఆ జీవోలో పేర్కొన్నారు. ఈ నెల 22 సోమవారం నుంచి విద్యార్థినీ,విద్యార్థులు కళాశాలలో అడ్మిషన్ కు దరఖాస్తు చేసుకోవచ్చని పేర్కొన్నారు. కూసుమంచిలో కళాశాల ఏర్పాటు పట్ల పాలేరు నియోజకవర్గానికి చెందిన విద్యార్థినీ, విద్యార్థులు వారి తల్లిదండ్రులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

## సాయినాధుని మందిరంలో అంగరంగ వైభవంగా శ్రీదేవి , భూదేవి సమేత శ్రీ వేంకటేశ్వర స్వామి వారి "కళ్యాణ మహోత్సవము"






ఖమ్మం కల్చరల్ జూలై 20 ప్రజా జ్యోతి. : ఖమ్మం గాంధీచౌక్ శ్రీ వరప్రధాత షిర్డీ సాయి మందిరంలో నిర్వహిస్తున్న గురు పౌర్ణమి వేడుకలలో భాగంగా శనివారం శ్రీ సాయినాథ్ స్వామి వారికి "తులసి దళములతో అర్చన" , శ్రీదేవి, భూదేవి సమేత శ్రీ వేంకటేశ్వర స్వామి వారి "కళ్యాణ మహోత్సవము" జరిగింది . భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని కళ్యాణని తిలకించారు . ఈ కార్యక్రమంలో మందిర చైర్మన్ వేములపల్లి వెంకటేశ్వరరావు , కార్యదర్శి అర్వపల్లి నిరంజన్ , కోశాధికారి కురువెళ్ల జగన్మోహన్రావు , పొట్టి ప్రసాద్ , కాకరపర్తి సూరి , భజన సంఘం సభ్యులు గన్నవరపు నాగేశ్వరరావు మరియు అనేకమంది సాయినాధుని భక్తులు , సభ్యులు పాల్గొన్నారు .

# ధరణి సహాయ కేంద్రాన్ని తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్








ఖమ్మం ప్రతినిధి జులై 20 ప్రజా జ్యోతి. జిల్లాలోని రైతులకు ఇబ్బంది లేకుండా ధరణి సంబంధిత సమస్యల పరిష్కారం కోసం ధరణి సహాయ కేంద్రంను సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు. కలెక్టరేట్ లో ఏర్పాటు చేసిన ధరణి సహాయ కేంద్రమును శనివారం కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఫిర్యాదు దరఖాస్తు నమోదు పుస్తకాలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి వారం ప్రజావాణిలో భూ వివాదాలకు సంబంధించి, ధరణి సంబంధిత సమస్యల పైనే ఎక్కువ మంది బాధితులు వస్తుండడంతో వాటిని పరిష్కారించేందుకు ప్రత్యేక దృష్టి పెట్టామని అన్నారు. కలెక్టరేట్ లో ప్రత్యేక హెల్ప్ డెస్క్ ఏర్పాటు చేసి ధరణిలో తమ సమస్యలకు సంబంధించి రైతులు దరఖాస్తు చేసుకునే సమయంలో ఎలాంటి పొరపాట్లకు తావులేకుండా సహాయ కేంద్రం లో సమాచారం అందిస్తామని తెలిపారు. రైతు సమస్య ను తెలుసుకొని, దానికి ఏఏ పద్ధతిలో అప్లై చేయాలి, ఏయే ఆధారాలను అందించాలనే విషయాన్ని సిబ్బంది వివరిస్తారు. అలాగే అప్లికేషన్ రిజెక్ట్ కాకుండా రైతులు ప్రతి చిన్న పనికి పదే పదే అధికారుల చుట్టూ తిరగకుండా ఈ విధానాన్ని అమలుచేస్తున్నామని చెప్పారు. మీ సేవా కేంద్రాల ద్వారా రైతులు సరైన నమూనా లో దరఖాస్తు చేసుకోకపోవడం, దరఖాస్తుకు సంబంధించి సరైన ఆధారాలను చూపించక పోవడం వలన అధికారులు పరిశీలన సమయంలో వాటిని తిర్కరిస్తున్నారని దీంతో రైతులు మళ్లీ దరఖాస్తు చేసుకోవాల్సి వస్తోందని, అందుకోసం దరఖాస్తు చేసే సమయంలోనే రైతులను సహాయం అందించేందుకు హెల్ప్ డెస్క్ లు ఉపయోగ పడుతాయని వివరించారు. ధరణి సహాయ కేంద్రంలో రైతులకు అందుబాటులో ఉండేలా కంప్యూటర్ ఆపరేటర్ ను నియమించామని, అప్లై చేసుకునే విధానంతో పాటు, దరఖాస్తు చేసుకున్న తర్వాత అప్లికేషన్ల స్థితిగతులను ను కూడా తెలుసుకోవచ్చని అన్నారు ఒకవేళ అప్లికేషన్ రిజెక్ట్ అయితే, ఎందుకు రిజెక్ట్ అయిందనే కారణం కూడా సిబ్బంది చెప్పుతారని కలెక్టర్ తెలిపారు.

# రెండు రోజులపాటు జిల్లాలో భారీ వర్షాలు

**అత్యవసరమైతే తప్ప బయటకు రావద్దు**
**ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాలతో ప్రజలు అప్రమత్తంగా ఉండాలి**
**అవసరమైతే డయల్ 100కు ఫోన్ చేసి పోలీసుల సేవలు పొందండి**
**ఎస్సైగజ్జెల నరేష్**






ముదిగొండ జూలై 20(ప్రజా జ్యోతి) : మండలంలో గత నాలుగు రోజులుగా ఎడతెరిపి లేకుండా విస్తారంగా కురుస్తున్న వర్షాల వలన మండలంలోని వాగులు, వంకలు,చెరువులు ,కుంటలు పొంగి ఉధృతంగా ప్రవహిస్తూ రోడ్లపైకి నీరు చేరే అవకాశం ఉన్నదని ఎస్సై జి గజ్జెల నరేష్ అన్నారు.వర్షాల ప్రభావంపై శనివారం ఆయన పత్రికలకు ప్రకటన విడుదల చేశారు.నీటిలో నాని ఉన్న పాత గోడలు శిధిలావస్థలో ఉన్న గృహాలలో నివసించొద్దని ఆయన ప్రజలను కోరారు,కాలి నడకన, వాహనాలతో ప్రజలు రోడ్లు దాటేటప్పుడు, అప్రమత్తంగా ఉండాలని,మరో రెండు రోజుల పాటు,వర్షాల కురిసే అవకాశం ఉన్నదని,ప్రజలు అత్యవసరమైతే తప్ప బయటికి రావద్దన్నారు. పోలీసు యంత్రాంగం,ఇతర శాఖలతో కలిసి ఇప్పటికే వర్షాల కారణంగా ప్రమాదకరంగా మారుతున్న రహదారులు,చెరువులు,వాగులు, కుంటలు వద్ద ఎలాంటి ప్రమాదాలు జరగకుండా ప్రజలు అప్రమత్తంగా ఉండేవిధంగా చర్యల చేపట్టామన్నారు.వరదల్లో చిక్కుకుని ఆపదలో ఉన్న వారిని రక్షించడానికి పోలీస్ శాఖ తరపున 24/7 అందుబాటులో ఉంటామని ఆయన తెలిపారు.ప్రజలు ఎవరైనా విపత్కర పరిస్థితులను ఎదుర్కొంటున్నట్లయితే వెంటనే 100కు డయల్ చేసి పోలీసుల సేవలు పొందాలని ఎస్ఐ జి నరేష్ పేర్కొన్నారు.

# ప్రభుత్వ హామీలను వెంటనే అమలు చేయాలి







## ఐద్వా జిల్లా కార్యదర్శి మాచర్ల భారతి

ఖమ్మం జూలై 20 ప్రజా జ్యోతి. : ఐద్వా ఖమ్మం జిల్లా కమిటీ సమావేశం ఈ రోజున సుందరయ్య భవన్ నందు బుగ్గవీటి సరళ అధ్యక్షతన జరిగింది.. ఈ సమావేశంలో జిల్లా కార్యదర్శి మాచర్ల భారతి మాట్లాడుతూ అధికార లోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం మహిళుకు తెల్లరేషన్ కార్డు ఉన్న వారికి 2,500 రూపాయలు ఇస్తారని, గ్యాస్ సిలిండర్ 500 లకా ఇస్తామని, ఇండ్లులేని పేరుకు గృహలక్ష్మి పేరుతో 5లక్షలు ఇస్తామని, కళ్యాణమస్తు పథకం. ద్వార వివాహానికి తులం బంగారం, లక్షరూపాయలు ఇస్తామని, బంగారు తల్లి పేరుతో పుట్టిన ప్రతి ఆడ బిడ్డకు ఆర్థిక సహాయం చేస్తామని ఆబ్జెక్ హామీలు ఇచ్చిన ప్రభుత్వం, అవి తెల్లరేషన్ కార్డుతో లింకుపెట్టి, రేషన్ కార్డు ఇవ్వకుండా, హామీలు అమలు చేయకుండా మహిళల పట్ల నిరక్ష్యం వహిస్తుందని అన్నారు. పెరిగిన ధరలకు అనుగుణంగా సంక్షేమ పథకాలను అమలు చేయాలని డిమాండ్ చేశారు.నూటికి 58% మంది మహిళలు పోషకాహారం అందక రక్తంహనతతో భారత పడుతున్నారని కించారు. 42%. పిల్లలు పౌష్టికాహార లోపంతో ఎదుగుదల లేకుండా. ఉన్నారని అన్నారు. ప్రభుత్వం విద్యకు, ఏర్యానికి నిధులు కేటాయించాలని అన్నారు. మహిళలను చైతన్యం చేసేందుకు రాష్ట్ర స్థాయి క్లాసులను కరీంనగర్ జిల్లాలో నిర్వహస్తున్నామని (26 నుండి 29 వరకు) నాలుగు రోజలు ఉంటాయని అతి జమ ప్రదం చేయలని పిలుపు నిచ్చారు.

ఈ సమావేశంయితో జిల్లా ఉపాధ్యక్షురాల్లు మెరుగురమణ, మెహరున్నసా బేగం, పత్తిపాక నాగసులోచన, జిల్లా కమిటీ సభ్యులు కత్తుల అమారావత, భాగం అజిత , బీబీ, ఫంగూర రమ, కుమారి, రజిత, సుమతి, బెల్లంలక్ష్మ సుగుణమ్మ, ఫరద, జన్నెలగడ్డ సునీత, మమ్మ, బొడ్డు పద్మ, వీరమ్మ తదితరులు హాజరయ్యారు.

# రైతాంగాన్ని మోసం చేసిన కాంగ్రెస్ ప్రభుత్వం

**రైతులందరికీ రుణమాఫీ చేయాలి**
**గత ఎన్నికల్లో ఇచ్చిన ఆరు గ్యారెంటీలు అమలు చేయడంలో**
**కాంగ్రెస్ ప్రభుత్వం విఫలం**
**సేవాలాల్ సేన జిల్లా ఉపాధ్యక్షులు గుగులోతు నెహ్రూ నాయక్**



తిరుమలాయపాలెం, జూలై 20, ప్రజా జ్యోతి : రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం రైతులందరికీ రుణమాఫీ చేస్తామని గత ఎన్నికల్లో హామీ ఇచ్చినప్పటికీ కొంతమందికే రుణమాఫీ చేయడం రైతులను మోసం చేయడమేనని రాష్ట్రంలోని రైతాంగానికి మొత్తం రెండు లక్షల రూపాయల లోపు రుణమాఫీ చేయాలని సేవలాల్ సేన జిల్లా ఉపాధ్యక్షులు పాలేరు నియోజకవర్గ ఇన్చార్జి గూగుల్ యూత్ నెహ్రూ నాయక్ డిమాండ్ చేశారు శనివారం తిరుమలాయపాలెం మండల కేంద్రంలో విలేకరులతో మాట్లాడుతూ గత ఎన్నికల్లో కాంగ్రెస్ అధికారం కోసం రైతులకు రెండు లక్షల రూపాయల రుణమాఫీ చేస్తామని కొంతమంది రైతులకి రుణమాఫీ చేసి మిగతా రైతులకు రుణమాఫీ చేయడం పట్ల కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీని నెరవేర్చలేదని రాష్ట్రంలో రైతులందరికీ రెండు లక్షల రూపాయల రుణమాఫీ చేయాలని డిమాండ్ చేశారు రాష్ట్రవ్యాప్తంగా 39 లక్షల రైతులు రుణమాఫీ కోసం ఎదురుచూస్తున్నారని రాష్ట్ర ప్రభుత్వం కేవలం 11 లక్షల మందికే రుణమాఫీ చేశారని ఇది చాలా బాధాకరమైన విషయమని ఆయన అన్నారు నూటికి 70 శాతం రైతులందరికీ రుణమాఫీ చేయకపోవడం హాస్య పదమని ఆయన అన్నారు రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో రాజకీయ లబ్ధి కోసమే కాంగ్రెస్ పార్టీ ఆడుతున్న డ్రామా అని రాష్ట్ర ప్రభుత్వానికి ఏ మాత్రం చిద్ధ శుద్ధి లేదన్నారు ఎకరాకు 7500 రూపాయలతో పాటు కౌలు రైతులకు అందించాలని అలాగే రైతు కూలీలకు 12000 రూపాయలు చొప్పున అందించి కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలను నెరవేర్చాలని ఆయన డిమాండ్ చేశారు.

## రైతాంగ సంక్షేమమే కాంగ్రెస్ ధ్యేయం

**ప్రజలకు ఇచ్చిన ఆరు గ్యారెంటీలు ప్రభుత్వం అమలు చేయటం పట్ల వర్షం వ్యక్తం చేస్తున్న కాంగ్రెస్ శ్రేణులు**
**మండల యూత్ కాంగ్రెస్ నాయకులు షేక్ నజీర్**



తిరుమలాయపాలెం, జూలై 20, ప్రజా జ్యోతి : రైతాంగ సంక్షేమమే కాంగ్రెస్ పార్టీ ధ్యేయం, కాంగ్రెస్ ప్రభుత్వం రైతుల పక్షపాతి అని ప్రజలకు ఇచ్చిన ఆరు గ్యారెంటీలు అమలు చేయడంలో కాంగ్రెస్ ప్రభుత్వం అగ్రస్థానంలో ఉందని మండల యూత్ కాంగ్రెస్ నాయకులు షేక్ నజీర్ అన్నారు. రైతు ఋణమాఫీ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం రైతుల పక్షపాతి, ప్రభుత్వం ఎన్నికల సందర్భంగా ఇచ్చిన హామీల అమలులో భాగంగా రెండు లక్షల రుణమాఫీని చేయబోతున్నామని తెలిపారు. యాదగిరి లక్ష్మీనరసింహస్వామి సాక్షిగా ఆగస్టు 15 లోపు రుణమాఫీ చేస్తామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హామీ ఇచ్చారని ప్రకటించిన తేదీ లోపే సంపూర్ణంగా రుణమాఫీ చేస్తున్నామని తెలిపారు. రైతును రాజును చేయడమే కాంగ్రెస్ ప్రభుత్వం లక్ష్యమని అన్నారు గత ప్రభుత్వం రైతులకు మాయమాటలు చెప్పి మోసం చేసిందన్నారు. టిఆర్ఎస్ ప్రభుత్వం అమలు చేసిన రుణమాఫీ వడ్డీలకుకూడా సరిపోలేదని విమర్శించారు. సీఎం ఎనుముల రేవంత్ రెడ్డి నేడు లక్షలోపు ఉన్న రైతులకు నేరుగా తమ అకౌంట్లో జమ చేయడం జరుగిందని, లక్ష యాభై వేల రూపాయల వరకు ఈ నెల చివరి వరకు చేసి వచ్చే నెల మొదటి వారానికి రెండు లక్షల రుణమాఫీని పూర్తి చేస్తారని తెలిపారు. ఈ ఋణమాఫీ సందర్భంగా ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క, రెవిన్యూ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరావు లకు రైతులు ఋణపడి ఉంటారన్నారు.

## రైతుల నోట్లో మట్టికొట్టిన రేవంత్ ప్రభుత్వం

**కొప్పుల ఉపేందర్ రెడ్డి, బి ఆర్ ఎస్ మండల నాయకులు**



తిరుమలాయపాలెం, జూలై 20, ప్రజా జ్యోతి : ప్రభుత్వం ఏర్పడ్డ వెంటనే రెండు లక్షల ఋణ మాపి చేస్తామని ఎన్నికల ప్రచారంలో ఊదార గొట్టిన రేవంత్ రెడ్డి, అధికారంలోకి రాగానే రుణమాఫీ తేదీలు మారుస్తూ చివరకి మొన్న చేసిన లక్షా ఋణమాపిలో 80 శాతం రైతులకు వర్తించకుండా చేసి రైతులను మోసంచేశారు. గత కేసీఆర్ ప్రభుత్వంలో చేసిన లక్షా ఋణమాపిలో మిగిలిన 6,000 కోట్లకు ఇంకో 800 కోట్లు కలిపి లక్ష రుణమాఫీ చేసినట్లు ఉదరగొడుతున్నారు. రేవంత్ వివిధ సందర్భంలో చెప్పిన లెక్కల ప్రకారం సుమారుగా 30 లక్షల మంది రైతులకి ఒక లక్ష రూపాయలు రుణమాఫీ కావాలి కానీ 11 లక్షల మందికి రుణమాఫీ చేసి మిగిలిన రైతులకు మొండి చేయి చూపించి మరొక్కసారి రేవంత్ సర్కార్ తెలంగాణ రైతులను మోసం చేసింది. అలాగే ఆరు గ్యారంటీలు ఎప్పటినుంచి అమలు చేస్తారో స్పష్టమైన తేదీలు ప్రకటించాలి. అప్పటివరకు ఈ ప్రభుత్వాన్ని టిఆర్ ఎస్ పార్టీ పక్షాన నిలదిస్తూనే రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీని మట్టి కరిపించడం ఖాయమని ఆయన తెలిపారు.

## నీటి పారుదలశాఖ యూనియన్ జిల్లా అధ్యక్షునిగా బజ్జూరి రమణారెడ్డి ఎన్నిక




బోనకల్,జూలై 20,ప్రజాజ్యోతి:బోనకల్ సబ్ డివిజన్లో నీటి పారుదల శాఖ వర్క్ ఇ న్స్పెక్టర్ గా విధులు నిర్వహిస్తున్న బజ్జూరి రమణారెడ్డి జిల్లా యూనియన్ లో అం చలంచలుగా ఎదుగుతూ శనివారం జరి గిన జిల్లా ఇరిగేషన్ ఎంప్లాయిస్ యూని యన్ ఎన్నికల్లో జిల్లా అధ్యక్షునిగా బజ్జూరి రమణారెడ్డి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.టీఎన్జీవో జిల్లా అధ్యక్షులు అబ్దుల్ హాసన్,ఎలక్షన్ ఆఫీసర్ చుంచు వీరనారాయణ సమక్షంలో ప్రమాణ స్వీకారం చేశారు.అనంతరం ఆయన మాట్లాడుతూ ఉద్యో గుల యొక్క సమస్యలపై ఎప్పటికప్పుడు తెలుసుకుంటూ, వారి సమ స్యల పరిష్కారం కోసం నిరంతరం పోరాటం చేస్తూ చురుకైన వ్యక గా మండలంతో పాటు,జిల్లాలో ఉన్న నీటి పారుదల శాఖ ఉద్యోగు లు పక్షాన అండగా నిలవనున్నట్లు ఆయన తెలిపారు.రమణా రెడ్డి ఎన్నిక పట్ల బోనకల్ సబ్ డివిజన్ డిఈ వెంకటేశ్వర్లు,ఏఈఈ కూరపాటి రాజేష్,ఆఫీస్ సిబ్బంది,మండలంలోని వివిధ పార్టీలకు చెందిన నాయకులు,పలువురు రైతులు రమణారెడ్డికి శుభాకాంక్షలు తెలిపారు.

# అంగన్వాడి లో పిల్లలను నమోదు చేయండి






**వారి భవితకు పునాది వేయండి**

పెనుబల్లి, జులై 20 (ప్రజాజ్యోతి): పెనుబల్లి మండల పరిధిలోని ఏరుగట్ల గ్రామం లో శనివారం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం స్త్రీ శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ఈ నెల 15 నుండి 20 వరకు జరుగునున్న అమ్మ మాట అంగన్వాడి బాట కార్యక్రమం లంకపల్లి సర్కిల్ ఏరుగట్ల పరిధిలో అంగన్వాడీ టీచర్లు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ ప్రభుత్వ అంగనవాడి టీచర్లు, అంగన్వాడి హెల్పర్లు, కౌమర బాలికలు, గ్రామస్తులు, పాఠశాల ఉపాధ్యాయులు, యువతి యువతలు, స్వచ్ఛంద సంస్థలు పాల్గొని తల్లిదండ్రులు తమ పిల్లలను అంగన్వాడీ కేంద్రాలలో చేర్పించాలని కోరుతూ ర్యాలీ నిర్వహించారు. అనంతరం బాలికల కోసం గ్రామస్థాయిలో స్కూల్ కమిటీ సభ్యులు, వివోలు, స్వయం సహాయక సంఘాలు, ఇతర ప్రతినిధులతో సమావేశం ఏర్పాటు చేశారు. రెండున్నర సంవత్సరాల పిల్లలను గుర్తించి వారి ఇండ్లను సందర్శించి పిల్లలకు అసెస్మెంట్ కార్డులు వారి అభివృద్ధిని గురించి తల్లిదండ్రులకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో స్కూల్ అంగన్వాడి టీచర్లు మాట్లాడుతూ ఈసీసీఈ డే మరియు సామూహిక అక్షరాభ్యాసం పాఠ్యాంశాలున్న కార్యకలాపాలు, మంచి అలవాట్లు, ప్రీ స్కూల్ విద్య యొక్క ప్రాముఖ్యత గురించి తెలియజేశారు. ఈ కార్యక్రమానికి తల్లిదండ్రులు ముఖ్య అతిథులుగా, సంఘం గ్రామ పెద్దలు, గర్భిణీలు, బాలింతలు, పిల్లలు హాజరయ్యారు. ఇంటింటికి అంగన్వాడీ కౌన్సిలింగ్ ని ఉపయోగించారు. అంగనవాడి స్కూల్లో అక్షరాభ్యాస కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో స్కూల్ టీచర్లు జి. మురళి (హెడ్మాస్టర్), టి. మురళీకృష్ణ, బి. నరసింహారావు, ఉద్దెన్ నాయక్, కే. వెంకటేశ్వర్లు, వివో సిహెచ్ నాగమణి, వార్డు మెంబర్లు బండి నరసింహారావు, పదం వరలక్ష్మి, రావూరి రజిని, కోట రామయ్య, అంగన్వాడీ టీచర్లు వి సుశీల ఎం రాఘవమ్మ ఆయాలు కే కృష్ణవేణి ఆర్ ప్రియాంక తదితరులు పాల్గొన్నారు.

## ముంచెత్తిన వాన

-మొదటి పేజి తరువాయి

గ్రామాలకు రాకపోకలు నిలిచిపోయాయి. దిగువన ఉన్న గ్రామాలు సంగ్యం, నల్లబల్లి, గౌరారం, పైడిగూడెం, తాటివారిగూడెం, సంజనాపురం మధ్య రాకపోకలు నిలిచిపోయాయి. సీతమ్మవాగు పొంగడంతో పర్ణశాల వద్ద దుకాణాలు కూడా నీటమునిగాయి.

### పెరుగుతున్న గోదావరి..

ఎగువన కురుస్తున్న వర్షాలకు భద్రాచలం వద్ద గోదావరి నీటిమట్టం క్రమేపీ పెరుగుతున్నది. ఉదయం నుంచి గంటకు అడుగు చొప్పున పెరుగుతూ వస్తున్నది. రాత్రి 8 గంటలకు 35.50 అడుగులకు చేరింది. ప్రస్తుతానికి ఎలాంటి ముప్పు లేకపోయినప్పటికీ రాత్రికి మరింత పెరిగే అవకాశం ఉన్నందున అధికారులు ప్రజలను అప్రమత్తం చేస్తున్నారు.

# పొంగులేటి సారు మా మండలం మీద దయ చూపండి

**శాంక్షన్ అయిన వంద పడకల ఆసుపత్రిని తరలించడం అనైతికం**

**తిరుమలాయపాలెం మండల ప్రజల ఆవేదన**



తిరుమలాయపాలెం, జూలై 20, ప్రజా జ్యోతి : తిరుమలాయపాలెం మండల కేంద్రంలో మంజూరైన వంద పడకల హాస్పటల్ టిఆర్ఎస్ హయాంలో 26 కోట్లతో శాంక్షన్ అయిన హాస్పటల్ ని తరలించడం అమానుషం హాస్పిటల్ వల్ల చుట్టుపక్కల గ్రామాల ప్రజలు ఎంతో వైద్య సేవలు పొందుతుంటే ఈ ప్రభుత్వ కళ్ళకు అది కనబడటం లేదా ప్రతి రోజుకి 300 మంది ప్రజలు హాస్పటల్లో లబ్ధి పొందుతుంటే వైద్యశాలలో 100 మంది లబ్ది పొందుతున్నారని అసత్య ప్రచారాలు తప్పు కాదా పొంగులేటి సారు హాస్పటల్ ని తరలించడం అనైతికం. వీలైతే ప్రభుత్వం కొత్త హాస్పిటల్ ని కూసుమంచిలో మంజూరి చేయవచ్చు కాని తిరుమలాయపాలెం మండల పేద ప్రజలు ఎంతోమంది లబ్ది పొందే హాస్పటల్ మీదే రాజకీయాలా ఈ హాస్పిటల్ వల్ల మండల ప్రజలు ఆరోగ్యంగా జీవిస్తున్నారు వీలైతే అభివృద్ధి చేయండి ఉన్న దాన్ని తరలించటం అమానుషం, ఇక్కడే 100 పడకల ఆసుపత్రిని కొనసాగించాలని కోరుతూ హాస్పటల్ ముందు అఖిలపక్షాల ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ధర్నా చేసిన మండల ప్రజలు స్వచ్ఛందంగా పార్టీలకు అతీతంగా పాల్గొన్న ప్రజలు మాట్లాడుతూ తిరుమలాయపాలెం మండల కేంద్రంలో 2023 ఆగస్టులో గత బిఆర్ఎస్ ప్రభుత్వం 100 పడకల హాస్పిటల్ గా మారుస్తూ 26 కోట్ల రూపాయలు మంజూరు చేస్తూ ఉత్తర్వులు జారీ చేయడం జరిగింది అప్పటినుంచి ఖమ్మం నుంచి డిప్యూటేషన్ మీద డాక్టర్లు నర్సులు వచ్చి పేద ప్రజలకు ఎంతో మంచిగా వైద్యం అందిస్తున్నారు. ఆ రోజు నుంచి ప్రజలందరూ ఖమ్మం వెళ్లకుండా వైద్యం చేయించుకుంటున్నారు కానీ ఇప్పుడు ఈ యొక్క వంద పడకల హాస్పిటల్ ను కూసుమంచికి తరలించాలని దీనిని 30 పడకల హాస్పిటల్ గా ఉంచాలని ప్రభుత్వం ఆలోచన చేస్తున్నట్టుగా ప్రజలు ఆందోళన చెందుతున్నారు డాక్టర్ల కౌన్సిలింగ్లో ఇప్పుడు తిరుమలాయపాలెం హస్పటల్ ఆగుపడకపోవడం వల్ల ఇక్కడకు వచ్చిన డాక్టర్లు మొత్తం వేరే చోటకు కౌన్సిలింగ్లో పెట్టుకొని వెళ్ళిపోతున్నారు దీనివల్ల పేద ప్రజలందరికీ అన్యాయం జరిగే పరిస్థితి ఉంది కాబట్టి తిరుమలాయపాలెం మంజూరైన వంద పడకల హాస్పిటల్ ఇక్కడే కొనసాగించాలని పనులను ప్రారంభించాలని తిరుమలాయపాలెం హాస్పిటల్ ముందు అఖిలపక్షాల ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ధర్నా నిర్వహించి ఆందోళన నిర్మించారు ఈ యొక్క ధర్నాను ఉద్దేశించి సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు మండల కార్యదర్శి కొమ్ము శ్రీను పాల్గొని ప్రసంగించారు శ్రీను మాట్లాడుతూ ఈ రాష్ట్రంలోని వెనుకబడ్డ మండలం తిరుమలయపాలెం మండలాన్ని అభివృద్ధి చేయకపోగా గత ప్రభుత్వం మంజూరు చేసిన హాస్పిటల్ ను కూసుమంచి తీసుకోవాలని ఆలోచన చేయటం అన్యాయమని ఇప్పటికైనా ఈ యొక్క ఆలోచనను వెనక్కి తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు ఈ యొక్క విషయంపై మంత్రివర్యులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి చొరవ తీసుకొని ఈ యొక్క సమస్యను వెంటనే పరిష్కరించాలని లేనియెడల ప్రజలు పెద్ద ఎత్తున మండల వ్యాప్తంగా ఆందోళన చేయాల్సి వస్తుందని ఆయన హెచ్చరించారు తిరుమలాయపాలెం మండలంలో గిరిజనులు దళితులు బీసీలు పేద ప్రజలు ఎక్కువ ఉన్నందున వారికి వైద్యం అందకుండా చేసే ప్రయత్నం అన్యాయమని ఇప్పటికైనా ఆలోచన విరమించుకొని ఇక్కడే కొనసాగించి పనులను ప్రారంభించాలని ఆయన డిమాండ్ చేశారు ఈ యొక్క ధర్నా సందర్భంగా పెద్ద ఎత్తున నినాదాలు చేశారు ఈ యొక్క కార్యక్రమంలో బి ఎం పి ఎస్ జిల్లా అధ్యక్షులు మట్టి దుర్గాప్రసాద్, సిపిఎం నాయకులు కొలిచలం స్వామి, నిరసన వెంకటేష్, పోలేపోయిన ముత్తయ్య, జాగటి ప్రసాద రావు, కొమ్ము వెంకన్న, లింగంపల్లి వీరస్వామి, బుచ్చి రాములు, కాంగ్రెస్ నాయకులు తాటికొండ కిరణ్, నూకతోటి సౌభాగ్యం, వార నాగరాజు, దోమల రమేష్, సిపిఐ నాయకులు లింగంపల్లి బుచ్చిరాములు, లింగంపల్లి ఉపేందర్, కృష్ణ, తోటమల్ల జయమ్మ, తోటమాళ్ల వెంకటేశ్వర్లు, నిరుసుల వీరస్వామి, కొమ్ము రాంబాబు, ఉపేందర్, ఎల్ లలిత, పోలే పొంగు బక్కయ్య, కే కుటుంబరావుతదితరులు పాల్గొన్నారు.

# సీఎం చేతుల మీదుగా ప్రోత్సాహక బహుమతి అందుకున్న సాయి అలేఖ్య

**ప్రిలిమ్స్ లో సీటు సాధించిన ఖమ్మం జిల్లా వాసి సాయి అలేఖ్య**

**యూపీఎస్సీ ప్రిలిమ్స్ లో కూడా అత్యధిక మార్కులు సాధించిన అలేఖ్య**

**ప్రిలిమ్స్ లో ఉత్తీర్ణత సాధించిన విద్యార్థులకు లక్ష రూపాయలు బహుమతి ప్రకటించిన సీఎం రేవంత్ రెడ్డి**

**ఆల్ ఇండియా లెవెల్ లో 938వ ర్యాంకు సాధించిన అలేఖ్య**

**సాయి అలేఖ్యను అభినందించిన డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క, తుమ్మల , పొంగులేటి**

బోనకల్, జూలై 20, ప్రజా జ్యోతి: పొరుగు రాష్ట్రాల నుంచే ఇప్పటివరకు ఎక్కువమంది ఐఏఎస్ ఐపీఎస్ లు కొట్టడం జరుగుతుంది కానీ సాయి అలేఖ్య మన తెలంగాణ రాష్ట్రం ఖమ్మం జిల్లా బోనకల్లు మండలం గోవిందాపురం గ్రామంలో పుట్టి ఆల్ ఇండియా లెవెల్ లో మంచి ర్యాంకు సాధించి పలువురు ప్రముఖులచే అభినందనలు వెల్లువెత్తునాయి. సాయి అలేఖ్య తండ్రి మధిర టౌన్ పోలీస్ స్టేషన్లో హెడ్ కానిస్టేబుల్ గా పనిచేస్తున్న ప్రకాష్ రావు ఏకైక కుమార్తె విధులు నిర్వహిస్తూ తన కుమార్తెను ఐఏఎస్, ఐపీఎస్ సాధించాలనే పట్టుదలతో ఫస్ట్ నుంచి కూడా చదువును వెనకాడకుండా ఉన్నత విద్యలను చదివించి వారి కళ నెరవేర్చే విధంగా తన పాప సాయి అలేఖ్య మన ముందు ఉండటం విశేషం. అలాగే ఈ సాయి అలేఖ్య లాగానే మన తెలుగు రాష్ట్రాల్లో ఎక్కువమంది చదువుకొని ఐఏఎస్ ,ఐపీఎస్ కొట్టాలని మన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రోత్సాహ బహుమతులు అందజేసి ఎంతో ఉత్తేజపరిచి వారికి ప్రభుత్వం అన్ని రకాలుగా అండదండలు ఉంటాయని సభాముఖంగా తెలియజేశారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క, రెవిన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ఉన్నారు.

